**22T(B)**

# SOCIAL STUDIES, Paper-II

*(Telugu version)*

**Parts A and B**

***Time : 2 hours 45 min.]*** ***[Maximum Marks : 40***

**గమనిక :** ఈ క్రింది ప్రశ్నలకు సమాధానములను ఎదురుగా గల ఖాళీలలో వ్రాసి **Part-B** ప్రశ్నపత్రాన్ని **Part-A** జవాబు పత్రానికి జత చేయుము.

## Part-B

***Time : 30 minutes*** ***Marks : 10***

**సూచనలు :**

1. సరియైన జవాబును ఎన్నుకొని వాటికెదురుగా ఉన్న అక్షరాన్ని A, B, C మరియు D లలో ఒక దానిని, CAPITAL LETTERS ద్వారా గుర్తించుము.
2. ప్రతి ప్రశ్నకు ½ మార్కు కేటాయించడమైనది.
3. కొట్టివేతలు, దిద్దడం వంటివి పరిగణనలోకి తీసుకోబడవు.
4. **అన్ని** ప్రశ్నలకు సమాధానము ఇవ్వవలెను.

## SECTION - IV

**సూచనలు :**

1. **అన్ని** ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
2. ప్రతి ప్రశ్నకు ½ మార్కు. *20×½=10*

**14.** ప్రపంచములో కమ్యూనిజం వ్యాప్తి కొరకు స్థాపించబడిన కొమ్మిన్‌టర్న్‌లో కీలకపాత్ర పోషించిన భారతీయుడు [ ]

(A) జవహర్‌లాల్ నెహ్రూ (B) భగత్ సింగ్

(C) M.N. రాయ్ (D) షౌకత్ ఉస్మాని

**15.** ఈ క్రింది జతలలో సరికానిది [ ]

(A) జర్మనీ పార్లమెంటు – రీచ్‌స్టాగ్ (B) జర్మనీ రహస్య పోలీస్ – గెస్టపో

(C) ఆష్విట్జ్ – హత్యా కేంద్రం (D) సామ్యవాదం – అడాల్ఫ్ హిట్లర్

16. ఈ క్రింది వాక్యాలలో సరియైనది. [ ]

(A) ఉత్తర నైజీరియాలో ఈబో తెగ అధికంగా వున్నారు.

(B) ఆగ్నేయ నైజీరియాలో యొరుబా తెగలు అధిక సంఖ్యలో వున్నారు.

(C) నైఋతి నైజీరియాలో హూసాఫులాని ప్రజలు అధికంగా వున్నారు.

(D) ఉత్తర నైజీరియాలో హూసాఫులాని తెగలు అధిక సంఖ్యలో కలరు.

17. వియత్నాం యుద్ధంలో జోక్యం చేసుకోవాలని అమెరికా నిర్ణయించుకోవడానికి గల కారణము. [ ]

(A) వియత్నాంలో కమ్యూనిస్టుల ఆధిపత్యం పెరుగుతుందని అనుకోవడం.

(B) వియత్నాం అమెరికాపై దాడి చేయడం.

(C) అమెరికా వర్తక వ్యాపారాలలో ఫ్రాన్స్ భాగస్వామి కావటం.

(D) వియత్నాంకు బ్రిటన్ సాయం చేయడం.

18. జియోనిష్ట్ ఉద్యమ లక్ష్యం .......... [ ]

(A) అరబ్బులకు ప్రత్యేక దేశం ఏర్పాటు

(B) చమురు నిల్వలు పొందుట

(C) యూదులకు ప్రత్యేక దేశం ఏర్పాటు

(D) ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవ మత విస్తరణ

19. సామాజిక నిర్మాణం కోసం భారత రాజ్యాంగం చేసిన ఏర్పాటు [ ]

(A) రిజర్వేషన్లు (B) బలహీన వర్గాలకు ప్రత్యేక రక్షణ

(C) అస్పృశ్యతను నిషేధించడం (D) పైవన్నీ

20. 'లింగం' అన్న పదాన్ని ఏ దేశ రాజ్యాంగ ప్రవేశిక పేర్కొంది? [ ]

(A) భారతదేశం (B) జపాన్

(C) నేపాల్ (D) దక్షిణ ఆఫ్రికా

21. భాషా ప్రయుక్త రాష్ట్రాల విభజన సమయములో ఏఏ భాషలను విస్మరించారు? [ ]

(A) గోండి (B) సంతాలి

(C) ఒరావన్ (D) పైవన్నియు

22. భారతదేశమునకు, చైనాకు మధ్య కుదిరిన ఒప్పందం [ ]

(A) సిమ్లా ఒప్పందము (B) పంచశీల ఒప్పందము

(C) సియాచిన్ ఒప్పందము (D) తాష్కెంటు ఒప్పందము

23. నైజీరియా ఏ దేశపు వలస [ ]

(A) పోర్చుగల్ (B) ఫ్రాన్స్

(C) బెల్జియం (D) ఇంగ్లాండు

24. మైరాపైబీ ఉద్యమము క్రింది అంశమునకు వ్యతిరేకంగా జరిగినది. [ ]

(A) బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగి గొడవ చేయడానికి.

(B) త్రిపురలో మానవ హక్కుల ఉల్లంఘనకు.

(C) రసాయనిక ఎరువుల వినియోగానికి.

(D) బహుళార్థ సాధక పథకాల నిర్మాణానికి.

25. ప్రస్తుత సామాజిక ఉద్యమాలలో మౌలిక అంశము. [ ]

(A) న్యాయం (B) మానవ హక్కులు

(C) ప్రజాస్వామ్యం (D) పైవన్నీ

26. 'న్యూడీల్' పాలసీ ఉద్దేశ్యము [ ]

(A) ఆర్థిక మాంద్యం వలన నష్టపోయిన వారికి సహాయం చేయడం

(B) ప్రపంచ యుద్ధాలలో నష్టపోయిన వారికి సహాయం చేయడం

(C) యూదులకు సహాయం చేయడం

(D) సైనికులకు సహాయం చేయడం

27. భారతదేశ అధికార భాష [ ]

(A) తెలుగు (B) హిందీ

(C) ఇంగ్లీషు (D) ఉర్దూ

28. లోక్ అదాలత్‌ల యొక్క ప్రయోజనం [ ]

(A) సామాన్య ప్రజలకు, న్యాయవ్యవస్థకు మధ్య దూరం తగ్గించుట

(B) తక్కువ ఖర్చు, సత్వర న్యాయం.

(C) ఉచిత న్యాయ సహాయం.

(D) పైవన్నియు.

29. అలీనోద్యమ లక్ష్యం కానిది [ ]

(A) ఏదైనా ఒక శక్తివంతమయిన కూటమిలో చేరి ప్రయోజనం పొందడం.

(B) సభ్యదేశాల మధ్య సహకారమును పెంపొందించటం

(C) ప్రచ్ఛన్న యుద్ధ ఉద్రిక్తతలను తగ్గించడం

(D) అగ్రదేశాల మధ్య సమదూరం పాటించడం

30. ప్రపంచ శాంతి కోసం మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత ఏర్పాటయిన సంస్థ [ ]

(A) ఐక్యరాజ్యసమితి (B) అలీనోద్యమము

(C) నానాజాతి సమితి (D) కొమ్మిన్‌టర్న్

31. USSR అవలంబించిన విధానం [ ]

(1) వేగవంతమైన పారిశ్రామికీకరణ

(2) ఉమ్మడి వ్యవసాయ క్షేత్రాలు

(A) 1 (B) 2

(C) 1 మరియు 2 (D) ఏదీ కాదు

32. సర్దార్ వల్లభాయ్ పటేల్ యొక్క గొప్ప కృషి [ ]

(A) స్వదేశీ రాజ్యాలను భారత యూనియన్‌లో చేర్చడం

(B) క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రారంభించడం

(C) హోం రూల్ ఉద్యమ నాయకత్వం

(D) భారత స్వాతంత్ర్య ప్రకటన

33. రాజీవ్ గాంధీతో సంబంధం గల అంశం [ ]

(A) దేశంలో టెలికాం విప్లవమును ప్రారంభించడం

(B) దేశంలో విజ్ఞాన శాస్త్రము, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానమును ప్రోత్సహించడం

(C) A మరియు B

(D) అత్యవసర పరిస్థితిని విధించడం

---